REGD No. H 18

విడిప్రతి 0-25 పై.

30-12-66 శుక్రవారం

# జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 38 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 52

## హామీలేదు గీమీలేదు!

భలే తమాషాగావుంది! సంత్ ఫతేసింగుగారేమో తనకు వ్రాత పూర్వకంగాగూడా హామీలు లభించాయని, అవి తనకు సంతృప్తిని కల్గించాయని ప్రకటన చేసుకున్నారు. కాని ప్రభుత్వప్రతినిధేమో హామీలులేదు, గీమీలులేదు అంటున్నారు. మధ్యవర్తి అయిన శ్రీ హుకుంసింగుకూడా వ్రాత పూర్వకమైన హామీలు లేవంటున్నారు. ఇదంతాచూచి ఫతేసింగుగారు చస్తానని మళ్లీ భీష్మించుకొని కూర్చుంటాడా ఏమి?

# జిల్లాలో ఎలక్షన్‌చిచ్చు రగుల్కొన్నది!

# కాంగ్రెస్ ముఠాలు బహిరంగ యుద్ధానికే దిగినవి!

## కాంగ్రెస్‌వర్గాలచుట్టూ పరిభ్రమిస్తున్న ప్రతిపక్షాల దౌర్బల్యస్థితి

## ఏ.సి.కి బట్టేపాటి రామిరెడ్డి- నాయుడుకి డాక్టరు కోటారెడ్డి- ప్రతిసీటూ ఒక రణరంగమే!

( మా రాజకీయ పరిశీలకుడు )

ఒకచోట సమైక్యతా నినాదం, ఇంకోచోట విచ్ఛిన్నకరధోరణి; ఒకచోట ధర్మోపదేశం, ఇంకోచోట నీతిమాలినతనం; ఒకచోట ఆదర్శాల వల్లింపు, ఇంకోచోట అనుచితవైఖరి: చెప్పేది శ్రీరంగనీతులు.... ఇదీ నేటి రాజకీయవాదుల, ముఖ్యంగా కాంగ్రెస్ నాయకుల రెండుతలల, రెండు నాల్కల అవతారం, వ్యవహారం! ఎన్నికలలో కాంగ్రెస్‌వాదులు సమైక్యంగా, చిత్తశుద్ధితో పనిజేయవలసిన అవసరాన్నిగుర్చి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారితోసహా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రకటనలు చూస్తుంటే ఇంకేమనుకోగలం?

నెల్లూరు జిల్లాలో ఎలక్షన్‌చిచ్చు బాగ రగుల్కొన్నది. కాంగ్రెస్ ముఠాలు ముసుగులు తొలగించుకొని నగ్నంగా వీధినపడినవి; రహస్యంగా వెన్నుపోటు పొడుచుకొనే పాత పిరికి పద్ధతిని వదలి, బహిరంగంగా, ముఖాముఖిగా, 'వీరోచితం'గా తలపడుటకే సిద్ధమైనవి; ప్రతి నియోజకవర్గానికి తమ తమ అభ్యర్థులను నిర్ణయించుకున్నవి; ప్రతి నియోజకవర్గం కాంగ్రెస్ కదన రంగంగా తయారైంది; ఇక పోరాటము, ఫలితమే తరువాయి.

ఏ. సి. సుబ్బారెడ్డిగారు నెల్లూరుకు రావడం, ఈ తిరుగుబాటు అధ్యాయం ప్రారంభం కావడం కాకతాళీయమే కావచ్చు: కాని, కాదనరాని సత్యం. ఇప్పుడు ఈ విషయంలో విప్లవవర్గీయులూ తీసిపోదలచుకున్నట్లులేదు. ఎత్తుకు పైఎత్తు వేయదలచుకున్నట్లున్నది; సరికిసరి వర్తించదలచుకున్నట్లున్నది; సమవుజ్జీగా, సవాలుగా నిలువదలచుకున్నట్లున్నది. ఉన్నట్లుండి ఒక్కసారి ఎలక్షన్ సంచలనం ముమ్మరంగా ప్రారంభమైంది.



కావలి పార్లమెంటు గోపాలరెడ్డిగారి స్థానంలో అభ్యర్థిగా నియమితులైన శ్రీ పొన్నలూరు కోటారెడ్డి

ఇక ప్రతిపక్షాలస్థితి మరీ దౌర్భాగ్యంగావుంది. స్వతంత్ర పార్టీ- పార్టీగా గాదనుకోండి- కాంగ్రెస్‌లోని ఒక వర్గంతో; అందులో రహస్యమేముంది, అసంవారి వర్గంతో; రహస్య మంతనాలు జరిపి ఏవేవో ఏర్పాట్లు చేసుకున్నారని వదంతి. జనసంఘ వారూ చర్చలు జరిపినట్లుంది; పర్యవసానం తెలియదు. ఇక రైట్ కమ్యూనిస్టుల లాలూచీ కూడా వున్నదంటారు. స్వతంత్ర పార్టీలోని ఒకవర్గం విప్లవీయులతో వుంది. లెఫ్ట్ కమ్యూనిస్టుల ధోరణి ఏమిటో స్పష్టంగా తెలియదు.లేదు. ఇల్లా ప్రతిపక్షాలుకూడా దిగజారిపోయ్యాయి; పతన మయ్యాయి.

ఈ తతంగమంతా చూస్తూంటే ఈసారి పార్టీల్ప్రసక్తే వుండేట్లులేదు;

—కొరవ 7 వ పేజీలో

## వి.బి.రాజుగారి అభ్యర్థిత్వం- ముఖ్యమంత్రి తుదిప్రయత్నమూ విఫలమైంది

( మా హైదరాబాదు విలేఖరి )

వి. బి. రాజుగారి వ్యవహారం తేలక ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డికి చికాకుగా వుంది. ఇప్పటిసభ్యులనే మళ్లీ ఎంపిక చేయాలని కామరాజ్ చేసిన ప్రతిపాదనను ఆమోదించడంవల్ల దెబ్బతిన్న ముఖ్యమంత్రి సహచరుల్లో వి. బి. రాజు, కె. విజయభాస్కరరెడ్డి ప్రముఖులు.

నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ జరిగి సంఖ్య తగ్గడంమూలాన కర్నూలు జిల్లాలో విజయభాస్కరరెడ్డికి నియోజకవర్గమంటూ లేకపోయింది.

కర్నూలులోక్‌సభ కేంద్రమంత్రి దామోదరం సంజీవయ్యకు ఇచ్చారు కనుక ఆ నియోజకవర్గంలోని శాసనసభా స్థానాలన్నింటికికూడా అభ్యర్థులను ఎంపిక చేసుకునే అధికారంకూడా సంజీవయ్యకే ఇచ్చారు. విజయభాస్కరరెడ్డి కోరిన డోన్ నియోజకవర్గం శేషన్నకు ఇచ్చారు.

వి. బి. రాజుగారు నగరంలోని గగన్ మహల్ అసెంబ్లీ నియోజకవర్గానికై దరఖాస్తు పెట్టుకున్నారు. కాని ప్రస్తుత సభ్యుడు అసెంబ్లీ ఉపసభాపతి వాసుదేవ నాయక్‌కి ఈ స్థానాన్నియిస్తూ కేంద్ర ఎన్నికలసంఘ వుపసంఘం సిఫార్సు చేసింది. దాన్నే కేంద్రఎన్నికలసంఘం ఖాయంచేసింది. ఒకవ్యాడు సంజీవయ్యకు చాలా అనుకూలంగావుండి, ప్రజల ఆగ్రహంకిలోనై ఎన్నికల్లో ఓడిపోయేటంతగా ప్రయోజనంపొందిన వి. బి. రాజేశ్వరరావుకు మెదక్‌జిల్లాలోని సిద్దిపేట నియోజకవర్గం ఇవ్వాలని ప్రదేశ్ ఎన్నికల సంఘం సిఫార్సుచేసింది. వి. బి. రాజుకు గగన్‌మహల్‌స్థానం దక్కలేదు కనుక సిద్దిపేట ఇవ్వమని ముఖ్యమంత్రి అర్థించారు. కాని కొంతకాలం ఈ సీటువిషయంలో నిర్ణయాన్ని వాయిదా వేసేంత గలిగారేగాని రాజుకు ఇప్పించలేకపోయారు. చివరికి రాజేశ్వరరావుకే ఈ స్థానం ఖాయంచేస్తూ కాంగ్రెస్‌అధ్యక్షుడు తీర్పుచెప్పారు. ఇటీవలనే ముఖ్యమంత్రి వందనవేరి రాజకీయసంఘనుంచి వైదొలగుతున్న టి. అంజయ్యకు నగరంలోని ముషీరాబాద్‌స్థానమిచ్చారు. రాజుగారి



కోసమని ఈ స్థానాన్ని వదులుకొనడానికి అంజయ్య తన సంసిద్ధతను వ్యక్తంచేశారు. కాని ఈ మార్పును కాంగ్రెస్‌అధ్యక్షుడు సమ్మతించాలి. నిన్ననే ఢిల్లీనుంచి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రికి సన్నిహితులద్వారా బ్రహ్మానందరెడ్డిగారి ఆశయం నెరవేరలేదని తెలుస్తున్నది.

బ్రహ్మానందరెడ్డిగారు, సంజీవరెడ్డిగారికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న పోరాటంలో ఆయనకు ఆలోచనలతో, ఎత్తుగడలతో తోడ్పడుతున్న ఇద్దరు మంత్రులలో వి. బి. రాజుగారు ప్రముఖులంటే అతిశయోక్తి కాదు. సంజీవయ్యవర్గంలో వలువురిని బ్రహ్మానందరెడ్డికి అనుకూలంగా త్రిప్పడంలో వి. బి. రాజు పాత్ర అనల్పమైనది

—కొరవ 6 వ పేజీలో

క్రొత్తసంవత్సరం - క్రొత్తశోభ

ఈ సందర్భమున
మా ఖాతాదారులందరకు
మా శుభాకాంక్షలు

ఇప్పటివరకు మమ్ముల ప్రోత్సహించిన విధమున ఇకముందు గూడ ప్రోత్సహించవలసినదిగా కోరుచున్నాము.

మావద్ద అన్నీ సరిక్రొత్త డిజయిన్లే

టెలక్సురీకోవాయిల్, సెల్యుబుటా రూబియా వాయిల్, రికోప్రింటు ఫుల్ వాయిల్, టెరిక్స్ ప్రింట్సు — ఇంకా అందమును ఇచ్చు సరిక్రొత్త రకములు చాలావచ్చివున్నవి - దయచేసి వచ్చిచూడండి.

లక్ష్మి టెక్స్‌టైల్స్,

(Opp. Nirmala Coffee Works)

ట్రంకురోడ్డు—నెల్లూరు

